పెన్షన్ కానుక కాదు.. హక్కు

- సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని అమలు చేయరా?
- ఏపీ, తెలంగాణ తెలుగు అకాడమీలపై హైకోర్టు ఆగ్రహం
- బకాయిలన్నీ 30 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశం
- తదుపరి విచారణ జూన్ 27కు వాయిదా

హైదరాబాద్, మే 11 (నమస్తే తెలంగాణ): చట్ట ప్రకారం ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యాక పెన్షన్ కోసం కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితిని తెలుగు అకాడమీ కల్పించిందని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. పదవీ విరమణ బకాయిలు చెల్లిస్తామని సాక్షాత్తు సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చి కూడా అమలు చేయలేదని తప్పు పట్టింది. పెన్షన్ అంటే ప్రభుత్వం ఇచ్చే కానుక కాదని, అది రిటైర్డు ఉద్యోగుల హక్కని స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు పింఛను తోపాటు పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాల్సిందేనని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల తెలుగు అకాడమీలను ఆదేశించింది. రెండు రాష్ట్రాలకు కేటాయించిన ఉద్యోగుల సర్వీసు రికార్డులను 15 రోజుల్లో పరస్పరం అందజేసుకోవాలని, ఆ తర్వాత పెన్షన్‌ను లెక్కించి మిగిలిన బకాయిలను 2 వారాల్లోగా చెల్లించాలని తేల్చిచెప్పింది. జీవిత చరమాంకంలో ఉన్న పెన్షనర్లు 6% వడ్డీ పొందేందుకు అర్హులని పేర్కొంటూ.. పెన్షన్, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులపై రెండు రాష్ట్రాలు నివేదిక సమర్పించాలని నోటీసులు జారీ చేసింది. ఆ నివేదికల పరిశీలన నిమిత్తం తదుపరి విచారణను జూన్ 27కు వాయిదా వేసింది. ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు అకాడమీని 2022 మే 1న విభజించారు. ఈ నేపథ్యంలో తమకు పూర్తిస్థాయి పెన్షన్ అందజేయడం లేదని రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 15 మంది పిటిషన్లు దాఖలు చేయడంతో జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం ఇటీవల ఈ తీర్పు ఇచ్చింది.

హైదరాబాద్‌లోని కామినేని దవాఖానలో కనీలాల్ భౌతికకాయం వద్ద నివాళులర్పించి, ఆయన తనయుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఓదార్చుతున్న కేటీఆర్. (ఇన్‌సెట్‌లో) కనీలాల్ (ఫైల్)

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు పితృవియోగం

- సంతాపం ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

చందంపేట, మే 11: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తండ్రి రమావత్ కనీలాల్ నాయక్ అనారోగ్యంతో కన్నుమూశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని కామినేని దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర సంతాపం తెలిపారు. రవీంద్రకుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తోపాటు పలువురు మాజీ మంత్రులు, వివిధ పార్టీల నాయకులు కన్నిలాల్ మృతదేహానికి నివాళులర్పించి రవీంద్రకుమార్‌ను పరామర్శించారు. ఆదివారం వారి స్వగ్రామం శేరిపల్లితండాలో కనీలాల్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పౌర సరఫరా శాఖలో ఉద్యోగం చేసిన కన్నిలాల్ నాయక్ రిటైర్ అయిన తర్వాత నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలోని శేరిపల్లితండా(రత్యతండా)కు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కనీలాల్‌కు ఐదుగురు కుమారులు. పెద్ద కుమారుడు రమావత్ రవీంద్రకుమార్ దేవరకొండ ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు సేవలందించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కనీలాల్ అంత్యక్రియల్లో పాల్గొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి, రవీంద్రకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించాలని అనుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. కేసీఆర్ దేవరకొండ పర్యటనకు నల్లగొండ కలెక్టర్ అనుమతి ఇవ్వలేదు. దీంతో కేసీఆర్ దేవరకొండ పర్యటన రద్దయింది.

ఆర్టీసీ బకాయిలు చెల్లించకుంటే చర్యలు

- నిజామాబాద్ విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు యాజమాన్యం నోటీసులు

హైదరాబాద్, మే 11 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్‌స్టేషన్ సమీపంలోని 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్ ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ ఆర్టీసీ) గతంలో అద్దెకిస్తూ ఒప్పందం చేసుకొన్నది. ఈ మేరకు ప్రస్తుతం ఆ సంస్థ.. ఆర్టీసీకి రావాల్సిన రూ.2.51 కోట్ల అద్దె బకాయిలను చెల్లించడం లేదని యాజమాన్యం పేర్కొన్నది. హైకోర్టు ద్వారా ఈ నెల 9న నోటీసులిచ్చినా ఎలాంటి స్పందన లేదని శనివారం ఆర్టీసీ అధికారులు తెలిపారు. శుక్రవారం నిజామాబాద్‌లో మీడియా సమావేశంలో ఆర్టీసీ అద్దె భూముల అంశంపై టీఎస్ఆర్టీసీ, ఆ సంస్థ ఉన్నతాధికారులపై మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అద్దె బకాయిల విషయంలో లీజ్ ఒప్పందం, హైకోర్టు ఆదేశాల ప్రకారమే సంస్థ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

89 మైనార్టీ గురుకులాల్లో 100% ఉత్తీర్ణత

హైదరాబాద్, మే11 (నమస్తే తెలంగాణ): ఎస్సెస్సీ ఫలితాల్లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ పరిధిలోని 89 గురుకుల పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణతను సాధించాయని అధికారులు తెలిపారు. మొత్తం 204 గురుకుల పాఠశాలలు ఉండగా కేవలం 89 స్కూళ్లలోనే 100శాతం ఉత్తీర్ణత నమోదు కావడం గమనార్హం. ఇంటర్ ఫలితాల్లో 26 మైనార్టీ గురుకుల కాలేజీల్లోనే 100శాతం ఉత్తీర్ణత నమోదైంది.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:

16 Year's Experience

Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,

Ex:Telangana Marriage Bureau Association.

H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్

B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,

Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:28 Yrs, 6'2", MS, Australia, SWE, 3 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి:37 Yrs, 5'9", M.Sc, Ph.D, B.Ed., Educational Institutions Director, 4 Cr. P/A 50 Cr. ప్రాపర్టీ గల Well Settled Family వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★కాపు:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★మున్నూరుకాపు:27 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★ముదిరాజ్: 37 Yrs, 5'8", M.Tech, SWE, Hyd, 80,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★పద్మశాలి:29 Yrs, 5'11" B.Tech, SWE, Hyd, 13 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★హిందూ మాల:29 Yrs, 5'9", B.Tech, (IIT) SWE, Bangalore, 50 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★హిందూ మాదిగ:29 Yrs, 5'5", M.Sc., Business Analyst, 1 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★CASTE No BAR: 29 Yrs, 5'4",B.Tech., (IIT) SWE, 16 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి-2nd Match: 36 Yrs, 5'11", MS, B.Tech, SWE, USA, 120K P/A వరునికి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'5", M.Tech, (IIT), SWE, Delhi, 8 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:30 Yrs, 5'3", MBBS, MD, Doctor వధువుకు MBBS, MD చేసిన Doctor వరుడు కావలెను. 7207930999

★కాపు:32 Yrs, 5'7", M.Tech, SWE, Hyd, 22 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9030315599

★మున్నూరుకాపు:28 Yrs, 5'6", MS, SWE, USA, 120K P/A తగిన వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★పద్మశాలి:28 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 8 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ముదిరాజ్: 28 Yrs, 5'4", B.Tech., SWE, Bangalore, 5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★హిందూ మాల: 31 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 35,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★హిందూ మాదిగ: 29 Yrs, 5'4", MBA, SWE, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★CASTE No BAR: 26 Yrs, 5'6", B.Tech, SWE, Hyd, 30,000/- P/M వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి- 2nd Match: 30 Yrs, 5'5", B.Tech., Central Govt. Job, 50,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)

ప్రతి అదనపు లైనుకు 125/-

9848077857

చిన్నారి గొంతులో క్యారెట్ ముక్క

బ్రాంకోస్కోపీతో తొలగించిన వైద్యులు

చిన్నారికి శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యులు

కొత్తకోట, మే 11: వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన చిన్నారి పీజా క్యారెట్ ముక్క మింగే క్రమంలో గొంతులో ఇరుక్కుపోయింది. ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతుండటంతో కుటుంబీకులు పట్టణంలోని రాహుల్ మల్టీ స్పెషాలిటీ దవాఖానకు తరలించారు. చిన్నారికి అప్పటికే ఆక్సిజన్ శాతం తగ్గి స్పృహ కోల్పోయింది. అప్రమత్తమైన వైద్యులు సీపీఆర్ మొదలు పెట్టారు. నోట్లోకి పైప్ పంపించి వెంటిలేటర్ సాయంతో కృత్రిమ శ్వాసను అందించారు. డాక్టర్లు మనీషారెడ్డి పర్యవేక్షణలో ఇంటర్నేషనల్ పల్మనాలజిస్ట్ వెంకట్‌రెడ్డి బృందం ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఊపిరితిత్తుల మధ్యలో ఇరుక్కున్న క్యారెట్ ముక్కను బ్రాంకోస్కోపీ సాయంతో తొలగించారు. 48 గంటల పాటు వెంటిలేటర్‌పై ఉంచి నిరంతరం వైద్య సేవలందించి చిన్నారి ప్రాణాన్ని కాపాడారు.

రాజీనామాలపై నెలాఖరులోగా నిర్ణయం

- హిమాచల్ స్పీకర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 11: ముగ్గురు స్వతంత్ర శాసనసభ్యుల రాజీనామా, ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వారిపై చర్యలు తీసుకునే అంశాలపై మే నెలాఖరు లేదా జూన్ తొలి వారంలో తుది నిర్ణయం తీసుకుంటానని హిమాచల్ ప్రదేశ్ స్పీకర్ కుల్‌దీప్ సింగ్ పఠానియా శనివారం తెలిపారు. ఎమ్మెల్యేల వైఖరిని గమనిస్తే వారు తీవ్ర వత్తిడిలో ఉన్నట్టు అర్థమవుతున్నదని, దీంతో దీనిపై విచారణకు ఆదేశించామని, వారి నుంచి వివరణ కోరామని ఆయన చెప్పారు. కాగా, ఫిబ్రవరి 27న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేశారు. తర్వాత శాసన సభ్యత్వాలకు పదవికి రాజీనామా చేసి, అది స్పీకర్ ఆమోదం పొందకుండానే మార్చి 22న బీజేపీలో చేరారు. రాజీనామా ఆమోదం పొందకుండా పార్టీ మారడాన్ని ఫిరాయింపుల నిరోధక చట్టం అనుమతించదు. ఈ నిబంధన ఆధారంగా వారిపై కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది.

కరీనాకు ఎంపీ హైకోర్టు నోటీసులు

- 'ప్రెగ్నెన్సీ బైబిల్' పుస్తకం పేరుపై వివాదం

జబల్‌పూర్, మే 11: బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టు శనివారం నోటీసులు ఇచ్చింది. ఆమె రాసిన 'కరీనా కపూర్ ఖాన్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' పుస్తకం పేరుపై వివాదం నేపథ్యంలో వివరణ ఇవ్వాలని కోరింది. క్రైస్తవుల పవిత్ర గ్రంథం బైబిల్ పేరును ఈ పుస్తకం పేరులో ఉపయోగించడంపై అభ్యంతరం తెలుపుతూ క్రిస్టోఫర్ ఆంటోనీ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్రైస్తవుల మనోభావాలను కరీనా గాయపరిచారని ఆరోపించారు. ఈ పిటిషన్‌ను విచారించిన మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఈ పిటిషన్‌పై జవాబు చెప్పాలని కరీనాకు నోటీసులు జారీ చేసింది. ఈ పుస్తకం విషయంలో అడ్వకేట్ ఆంటోనీ పట్టు వదలకుండా కరీనాపై పోరాడుతున్నారు. ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేయడానికి నిరాకరించారు. తర్వాత మెజిస్ట్రేట్ కోర్టుకు, అడిషనల్ సెషన్స్ కోర్టులకు వెళ్లగా అక్కడ ఆయన పిటిషన్‌లను కోర్టులు తిరస్కరించడంతో హైకోర్టును ఆశ్రయించారు.

సారేన్ కేసులో మరో మగ్గురు అరెస్టు

రాంచీ, మే 11: జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సారేన్ అరెస్టు అయిన భూ ఆక్రమణకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మరో ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శనివారం వెల్లడించింది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈ నెల 9న సంజీత్ కుమార్, మహ్మద్ ఇర్షాద్, తపస్ ఘోష్‌లను కస్టడీలోకి తీసుకొన్నామని తెలిపింది. భూ రికార్డుల ఫోర్జరీ, ట్యాంపరింగ్ చేయడంలో వీరి పాత్ర ఉన్నట్టు గుర్తించామని పేర్కొన్నది. సంజీత్, ఘోష్‌లు రిజిస్ట్రార్ ఆఫ్ అస్యూరెన్సెస్‌లో కాంట్రాక్టు ఉద్యోగాలు పని చేస్తున్నారని తెలిపింది. కాగా, ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటి వరకు సారేన్ సహా 25 మందిని అరెస్టు చేసింది.

BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.15,2.30,6.15,9.30

First Air Conditioned Theatre with Dolby Atmos in Hyderabad (Single Screen)

రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.45,7.35,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,8.05,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,1.55,7.45,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.20,2.15,5.10,8.05,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.55,7.45,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35,2.00,7.50,10.45
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.50,1.45,7.35,10.30
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 11.10,7.55,10.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.10,2.05,8.05,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.05,7.55,10.50
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 12.45,3.40,6.35,9.30
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,1.50,7.30,10.20
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,5.10,8.00,10.50
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 11.30,5.10,8.00,10.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,2.50,8.30,11.20
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 12.00,5.10,8.10,10.55
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,7.30,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,1.55,4.50,7.40,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.20,7.15,10.10
INOX పత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 10.40,1.30,7.35,10.30
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,4.50,7.45,10.40
మీరజ్ సినిమాస్ - బిలసుఖ్‌నగర్ 11.10,5.00,10.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.20,2.10,7.50,10.40
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.20,2.10,7.50,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.10,4.50,7.50,10.40
లక్ష్మీనరసింహా - మియాపూర్ 11.10,4.50,7.50,10.40
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.15,4.15,7.15,10.15
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.50,4.25,7.45,10.45
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.30,4.40,10.00PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 1.30,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,5.00,8.00,10.00
ఎఎఎ - అమీర్‌పేట్ 10.55,4.25,7.35,10.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,7.25,10.20
టివోలి - సికింద్రాబాద్ 11.15,4.50,7.40,10.30
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.00,7.45PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.50,7.30,10.35PM
శివసంప - బిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,7.40,10.45PM
రాధిక - క్రిష్ణా 1.30,10.35PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.35,3.15,8.35,11.05
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.30,7.20,10.35
షా - చింతల్ 9.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,4.30,10.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.35,7.30,10.40
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.45,7.45,10.45

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.15,6.00,9.15
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 2.30,9.45
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 2.00,9.00
SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.30,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 2.30,9.30
SVC శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
తాట్కూలి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 2.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 2.15,9.15
VLS శ్రీదేవి - చిలకలగూడ 2.30,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 2.25,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 2.30,9.30
రంగ - జీడిమెట్ల 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00
ముక్తా ఎ2 సెన్సేషన్ - ఖైరతాబాద్ 2.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 2.00,9.00

వరంగల్ జిల్లా: రాఖిత 70 ఎ/సి - వరంగల్; ఏషియన్ జెమిని - వరంగల్; పివిఆర్ యస్2 - వరంగల్; అమృత ఎ/సి - హన్మకొండ; ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ; భవాని 70 ఎ/సి - కాజీపేట్; లక్ష్మి - మహబూబాబాద్; శ్వర కళామందిర్ ఎ/సి - జనగాం; ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్; కాకతీయ 70 ఎ/సి - పరకాల; శాంతి 70 ఎ/సి - మరిపెడ; జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం జిల్లా: శ్రీతిరుమల 70 ఎ/సి - ఖమ్మం; SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం; ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం; సాయి బాలాజీ ఎ/సి - సత్తుపల్లి; లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర; సత్యభాస్కర్ ఎ/సి - మణుగూరు; కళాంజలి 70 ఎ/సి - ఇల్లందు; లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట; వాసవి 70 ఎ/సి - వైరా

కరీంనగర్ జిల్లా: వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్; SVC ప్రతిమా - కరీంనగర్; ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్; మ్యాజిక్ ఎ/సి - గోదావరిఖని; శ్రీనివాస 70 ఎ/సి - జగిత్యాల; ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి; సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి; కిన్నెర 70 ఎంఎం ఎ/సి - కోరుట్ల; వికెఎం 70 ఎ/సి - హుస్నాబాద్

నిజామాబాద్ జిల్లా: SVC విజయ - నిజామాబాద్; పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్; రీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్; వెంకటేశ్వర - బాన్సువాడ; ఏషియన్‌ప్రియా డీలక్స్ - కామారెడ్డి

పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్

మహబూబాబాద్ జిల్లా: శ్రీ కృష్ణ 70 ఎ/సి - మహబూబ్‌నగర్; ఎఎడి వెంకటాద్రి - మహబూబ్‌నగర్; సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్; SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్; వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి; MYTHRI పార్థసారథి - కల్వకుర్తి; రవి 70 ఎ/సి - నాగర్‌కర్నూల్; వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్; శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల; శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట; వినయాంబ ఎ/సి - ముత్తిపాడు

నల్లగొండ జిల్లా: పివిఆర్ ఎస్ సినిమాస్ - నల్గొండ; ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ; విప్రోస్ మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ; వెంకటేశ్వర 70 ఎ/సి - కోదాడ; విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ; ఏషియన్ తిరుమల - సూర్యాపేట్; వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్; అంబిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్; లక్ష్మీ ఎ/సి - యాదగిరిగుట్ట; శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్

ఆదిలాబాద్ జిల్లా: ఏషియన్ సపరాజ్ - ఆదిలాబాద్; వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల; సపరాజ్ ఎ/సి - సంగారెడ్డి; తిరుమల 70 ఎ/సి - నిర్మల్; SVC జెమిని - మంచిర్యాల; వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్; కమల 70 ఎ/సి - బైంసా; మహాసంబంధ ఎ/సి - లక్ష్మిబ్రేట్ పేట్

మెదక్ జిల్లా: ఏషియన్ సాయిదత్త 70 - మెదక్; సపరాజ్ ఎ/సి - సంగారెడ్డి; ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్; వెంకటేశ్వర 70 ఎ/సి - సిద్దిపేట్; మహేశ్వరి ఎ/సి - సదాశివపేట్; తిరుమల 70 ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి జిల్లా: SVC తిరుమల - తాండూర్; ఏషియన్ శైలజ - వికారాబాద్; వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ల

రాయచూర్: పూర్ణిమ ఎ/సి - రాయచూర్; మీరజ్ ఎ/సి - రాయచూర్; చంద్రహాస్ ఎ/సి - గంగావతి; శరణబసవేశ్వర - సింధ్దనూర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

LITTLE THOUGHTS CINEMAS

2వ వారం

SUMMER'S FIRST BLOCKBUSTER

TUPAKI (2.75) | M9 NEWS (2.5) | TELUGU360 (2.75) | 123 TELUGU (2.75)

GREAT ANDHRA (2.75) | TIMES OF INDIA (3) | DECCAN CHRONICLE (2.75) | GULTE (2.75)

CINEMA EXPRESS (3.5) | CINE JOSH (2.75)

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 5.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 2.00PM
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.50PM
PVR పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 10.25PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 5.00PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 5.00PM
PVR యస్2 ఎ/సి - మల్లాపూర్ 7.15PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00PM
Cinepolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 5.10PM
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 4.55PM
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 10.15PM
Cinepolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 5.20PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 7.25PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.40PM
INOX పత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 4.50PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.50PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.30PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40PM
లక్ష్మీనరసింహా - మియాపూర్ 4.30PM
AMB ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.30PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 4.35,7.30PM
సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 4.40PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 4.30PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.50PM
జెపి ఎ/సి - చందానగర్ 7.35PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 2.45PM
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 1.30PM
సినీమార్ట్ ఎ/సి -